ఉత్తరాఖండ్ లోయలో పడిన టెంపో ట్రావెలర్.. 10 మంది మృతి … | 1

నారద వర్తమాన సమాచారం

జూన్ :15

లోయలో పడిన టెంపో ట్రావెలర్.. 10 మంది మృతి …

ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్లోని బద్రీనాథ్ హైవే సమీపంలో శనివారం షాకింగ్ ఘటన జరిగింది. 23 మంది ప్రయాణికులతో వెళ్తున్న టెంపో ట్రావెలర్ అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 10 మంది చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్డీఆర్ఎఫ్, పోలీసు బృందాలు అక్కడకు చేరుకున్నాయి. సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది